భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

ఎనిమిదేళ్లుగా వినాయకుడిని ప్రతిష్ఠిస్తున్న పూర్వ విద్యార్థులు

భారత్ సమాచార్, నిర్మల్ జిల్లా: నిర్మల్ పట్టణంలోని ఇందిరా నగర్ కూడలి వద్ద శ్రీ సరస్వతి శిశు మందిర్‌కు చెందిన 2000–2001 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు గత ఎనిమిదేళ్లుగా వినాయకుడిని ప్రతిష్ఠిస్తూ తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ప్రతి ఏడాది గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ తమ ఆధ్యాత్మిక, జాతీయ భావాలను చాటుతున్నారు.

ఈ బ్యాచ్‌లో దాదాపు 100 మంది విద్యార్థులు ఉండగా, ప్రస్తుతం అందుబాటులో ఉన్న వారంతా ఒకచోట చేరి గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. పూర్వ విద్యార్థులంతా కలిసి ఉత్సవాలను నిర్వహించడం ద్వారా తమ మధ్య ఉన్న అనుబంధాన్ని కొనసాగిస్తున్నారు.

అంతేకాకుండా శ్రీ సంకల్ప్ వెల్ఫేర్ సొసైటీని ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గణేష్ ఉత్సవాలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి తమవంతు సహకారం అందిస్తున్నారు.

© 2026 Bharath Samachar